క్లుప్తంగా

గౌడ జేఏసీ వైస్ చైర్మన్‌గా మహేందర్



మొగుళ్లపల్లి: ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ జేఏసీ వైస్ చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన వేముల మహేందర్‌గౌడ్‌ను నియమించినట్లు గౌడ జేఏసీ చైర్మన్ బైరీ రవికృష్ణ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహేందర్‌గౌడ్ గౌడ కులస్తుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన గౌడ జేఏసీ చైర్మన్ బైరీ రవికృష్ణ గౌడ్, వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్, చిర్ర రాజు గౌడ్‌లకు మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

రజిని జయంతి వేడుకలు



టేకుమట్ల: మండలంలోని కుందనపల్లి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తించి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వంగల రజిని జయతి వేడుకలను మంగళవారం స్థానిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పైడిపాల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుందనపల్లి, బండపల్లి సర్పంచ్‌లు పొన్నం కోమల, నామని రాజేందర్, ఎంపీటీసీ పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోపాల్, ఉపాధ్యాయులు వంశీ, విజయలక్ష్మీ, సతీష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు ప్రవీన్, హకీం, సునీల్, మియాపురం జగన్నాదం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మహదేవపూర్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న పల్లె ప్రకృతి వనం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాళేశ్వరం నుంచి ఇసుక లోడుతో వస్తున్న లారీ పల్లె ప్రకృతి వనం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని పక్కన ఉన్న ఆటోను ఢీకొట్టి మేకల మందపైకి వెళ్లింది. కాగా, ఈ ప్రమాందంలో ఆటోలో ఉన్న బిల్కిస్ బేంగానికి గాయాలు కావడంతో స్థానిక సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అలాగే మేకల మందలోని ఒక గొర్రె మృతి చెందగా మరో మేకకు కాళ్లు విరిగినట్లు తెలిపారు. ఈ మేరకు గొర్ల కాపరి సల్పాల సంపత్ రూ.20,000 వరకు నష్టం జరిగిందని, లారీ డ్రైవర్ బానోత్ నరేష్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు,

పరామర్శ



చిట్యాల: మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రాము అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను చేనేత రాష్ట్ర కార్యదర్శి కట్కూరి నరేందర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కోక్కుల రాములు, చింతల సుమన్ ఉన్నారు.

ఆర్థిక సాయం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు 15వ వార్డుకు చెందిన ఇనుగంటి లాలయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు రూ.10వేలు పంపించగా ఆ నగదును పార్టీ నాయకులు షఫీ, కన్నెబోయిన రాజు బాధిత కుటుంబానికి అందజేశారు. కొండ సమ్మయ్య, అల్లంల రమేష్, ఉన్నారు.

ఎడతెరిపిలేని వాన

టేకుమట్ల: సహాయక చర్యల్లో ఎస్సై చల్ల రాజు



చిట్యాల: వరదను పరిశీలిస్తున్న అధికారులు




కాటారం: బొర్రవాగు కాజ్‌వేకు అడ్డుగా పెట్టిన ట్రాక్టర్



టేకుమట్ల:సహాయక చర్యల్లో కానిస్టేబుల్ హర్షితారెడ్డి





రేగొండ మండలంలోని పాండవుల గుట్టలో జలపాతం



మత్తడి పోస్తున్న టేకుమట్ల చెరువు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం భారీ వర్షం కురిసింది. సోమవారం అర్ధరాత్రి మొదలైన వర్షం గెరువు ఇవ్వకుండా కొనసాగింది. జోరుగా కురుస్తున్న వానలకు చెరువులు, కుంటలు, వాగులు నిండి జలకళను సంతరించుకున్నాయి. చెరువులు, కుంటలకు మత్తళ్లు పడి వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. పలు చోట్ల పంటపొలాలు నీటమునిగాయి. రోడ్లన్నీ నీట మునగటంతో పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాలు జలమయం కావడంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



రేగొండ మండలం జూబ్లీనగర్ శివారులోని లోలెవల్ కల్వర్టుపై నుంచి ప్రవహిస్తున్న నీరు



పెద్దంపల్లిలో నీట మునిగిన పంట పొలాలు



చిట్యాల: ఉధృతంగా ప్రవహిస్తున్న మోరంచవాగు



చిట్యాల: మోరంచ వాగుపై నిలిచిన బ్రిడ్జి నిర్మాణ పనులు



మల్హర్: ఉధృతంగా ప్రవహిస్తున్న తాడిచెర్ల మానేరు



టేకుమట్ల: ధ్వంసమైన కల్వర్టు



వరద ఉధృతికి దెబ్బతిన్న పత్తిపంట



గోరికొత్తపల్లి శివారులో ప్రవహిస్తున్న లోలెవల్ కల్వర్టు

కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

టేకుమట్ల: వీఆర్ఏలకు పేస్కేల్ వర్తింపజేస్తూ జీఓను జారీ చేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు వీఆర్ఏలు మంగళవారం మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. వీఆర్ఏల మండల అధ్యక్షుడు పొనగంటి బాబు మాట్లాడుతూ.. సంవత్సరాలుగా చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్న వీఆర్ఏల జీవితాల్లో పేస్కేల్‌తో ఉద్యోగ భద్రత కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు ఉన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

అదనపు నీటితో ప్రమాదకరంగా చెరువు



తాడిచెర్ల ఊర చెరువును పరిశీలిస్తున్న ఎంపీపీ మల్హర్‌రావు

మల్హర్: తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ మైన్ అదనపు నీటిని తాడిచెర్ల ఊరచెరువులోకి మళ్లీంచండతో చెరువు ప్రమాదకరంగా మారిందని, దీనికి ఏఎమ్మార్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని తాడిచర్ల ఊర చెరువును ఇరిగిగేషన్ డీఈ మధుసూదన్‌రావుతో కలిసి ఎంపీపీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులోకి భారీగా వరద నీరు చేరిందన్నారు. గతంలో ఉన్న బీటీ రోడ్డు, వరద నీరు వెళ్లే కల్వర్టులను తొలగించడంతో దాదాపు 500 ఎకరాలకు సరిపడా ఓసీపీ నీళ్లను అధికారులు ఈ చెరువుకు మళ్లీంచడంతో చెరువు గండిపడే ప్రమాదానికి దారి తీసిందని ఆరోపించారు. దీంతో అయకట్టు రైతులు, గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. భవిష్యత్‌లో చెరువుకు ఎలాంటి ప్రమాదం జరిగిన బాధ్యతను కంపెనీనే భరించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు చిత్తశుద్ధితో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఓసీపీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని ఆయకట్టు రైతులకు ఈ సందర్భంగా డీఈ హామీ ఇచ్చారు.

బీఎల్ఓలకు అవగాహన



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న బీఎల్ఓలు

మహదేవపూర్: సర్వత్రిక ఎన్నికల సన్నద్ధం కోసం బీఎల్ఓలకు మంగళవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహదేవపూర్, పలిమెల మండలాలకు చెందిన సూమారు 60 మంది బీఎల్ఏలు హాజరు కాగా నియోజకవర్గం ట్రైనర్ సంపత్‌రావు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్, పలిమెల తహసీల్దార్లు మాధవి, స్రవంతి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, హరిప్రసాద్, శ్రీనివాస్, రాజేశ్వర్, శ్రీధర్ తదతరులు పాల్గొన్నారు.

తక్కళ్లపాడు చెరువు కట్ట పరిశీలన



చెరువు కట్టను పరిశీలిస్తున్న ఆర్ఐ సునీల్

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్ సమీపంలోని తక్కళ్లపాడు చెరువు కట్టను ఆర్ఐ సునీల్ రైతులతో కలిసి మంగళవారం పరిశీలించారు. చెరువు కట్టను ఎంపీటీసీ కుక్కల శ్రీనివాస్ ధ్వంసం చేసి చేపల కుంటకు నీళ్లు మళ్లించుకుంటున్నారని రైతులు ఆదోళన చేసి తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్ఐ సునీల్ చెరువును పరిశీలించారు. చెరువులో నుంచి అక్రమ నీటి మళ్లింపు నిలిపివేయాలని సంబంధిత ఎంపీటీసీ శ్రీనివాస్‌కు సూచించారు. కట్టకు వేసిన పైపులను వెంటనే తొలగించకుంటే ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆర్ఐ హెచ్చరించారు.

మహాసభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న విజయకుమార్

భూపాలపల్లి రూరల్: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో విజయ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ బిల్లు చేపడుతామని చెప్పి 10 సంవత్సరాలు అవుతున్న వర్గీకరణ చేపట్టలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చిన వర్గీకరణపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. వర్గీకరణ కోసం జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద సురేష్ మాదిగ, దినేష్, నోముల సంతోష్, కల్లేపల్లి కుమార్, శేఖర్, మహేష్, ప్రేమ్, బచ్చల శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

టేకుమట్ల: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దంపల్లిలో వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన 52 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులను అందించి, ఇద్దరి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వరదల వల్ల నీరు కలుషితం అవుతుంది కావున తప్పని సరిగా కాచి చల్ల్రా నీటినే తాగాలన్నారు. దోమలు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల వసంతసారయ్య, ఉప సర్పంచ్ దాసరి కుమారస్వామి, ఏఎన్ఎం సంగీత, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఆశా కార్యకర్త సరిత పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

వాజేడు: గ్రామాల్లోని ప్రజలు మావోయిస్టులకు సహకరించొద్దని ఎస్సై వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలో సమస్యలను అడిగి తెలసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసాంఘీక శక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైన గ్రామాల్లోని వస్తే వారి సమాచారాన్ని పోలీసులకు తెలపాలన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



కాటారం: నినాదాలు చేస్తున్న కార్మికులు



మొగుళ్లపల్లిలో..



చిట్యాలలో..

మొగుళ్లపల్లి: పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎగుల చేస్తున్న సమ్మె మంగళవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బైరగోని కుమారస్వామి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్యాతరాజు రాజయ్య, అబ్బు, మ్యాదరి రమేష్, జగన్నాధం,శ్రీరాం క్రిష్టయ్య, పాల్గొన్నారు.

కాటారం: తమ డిమాండ్లను నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కార్మికులు చేపట్టిన సమ్మెమంగళవారం 20వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మెండ మల్లేశ్, దోమల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు కొండయ్య పాల్గొన్నారు.

చిట్యాల: గ్రామ పంచాయతీ సిబ్బంది ఇరవై రోజులుగా సమ్మె చేస్తున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మ్యాదరి రాజేందర్, జిల్లెల కుమార్ అన్నారు. ప్రభుత్వం స్పందించి జీపీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

భూపాలపల్లి అర్బన్: ది కాకతీయఖని కోల్‌ట్రాన్స్‌ఫోర్ట్స్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు సొసైటీ గౌరవ అధ్యక్షుడు గంప నర్సింహారెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా మల్లోజు సతీష్, ఉపాధ్యక్షుడిగా చంద్రగిరి సారయ్య, ప్రధాన కార్యదర్శిగా బిరుదు సంతోష్, అనుబంద కార్యదర్శిగా పిల్లల దీపక్, కోశాధికారిగా బడితల సంతోష్, కార్యవర్గ సభ్యులుగా గాజె బాబు, సిరికొండ కిషోర్, రమేష్, వినయ్, తిరుపతి, పవర్, సుగుణాకర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.